


# నవభూమి వరంగల్

అనుబంధం

14 ఏప్రిల్,2025 సోమవారం పేజిలు:5

www.epaper.navabhoomi.in


## వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ చట్టవిరుద్ధం: మహబూబాబాద్ వక్ఫ్

# పరిరక్షణ కమిటీ




**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 13,** మహమ్మద్ అక్బర్, నవభూమి ప్రతినిధి: వక్ఫ్ అమెండ్మెంట్ బిల్ -2024 చట్ట విరుద్ధమైనదని మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ కమిటీ, జిల్లా కేంద్రంలోని షాదీఖానాలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం లో పాల్గొన్న వక్తలు అన్నారు. ఈ బిల్లు ముస్లిం మైనారిటీలకు ఆర్థిక స్వావలంబనగా నిలిచిన వక్ఫ్ బోర్డ్ ను ఆర్థికంగా నిర్వీర్యంగా చేసి , దాని ఆధీనంలో ఉన్న ఆస్తులను కార్పొరేట్ సంస్థ లకు అప్పనంగా కట్టబెట్టటానికే వక్ఫ్ బోర్డు ను సవరణ చేసి చట్టంగా తీసుకోవచ్చి ముస్లిముల రక్షణకు భద్రత లేకుండా చేసే కుట్ర దాగుందన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం వివిధ రూపాలలో ముస్లింల ఆహార అలవాట్లు , వస్త్రధారణ , ఆచార వ్యవహారాలు ,ముస్లిం ధర్మం , ముస్లింల సంస్కృతి యందు జోక్యం కల్పించుకోవడం ద్వారా వారి యొక్క ధార్మిక మత స్వేచ్ఛకు, భావజాలానికి భంగం కలిగించే అనేక కార్యక్రమాలను చాప కింద నీరుగా చేపట్టిందని అన్నారు. ఈ సవరణ చట్టం ద్వారా ముస్లింల ప్రాథమిక హక్కుల కు అన్ని రకాలుగా బలహీనపరిచి వారిని తమ చెప్పు చేతుల్లో పెట్టుకొనుటకు అనుసరిస్తున్న విధానమని అన్నారు. ఈ నూతన బిల్లు ,వక్ఫ్ ఆస్తులను నాశనం చేస్తుందని, తమ రహస్య ఎజెండాను అమలు పరుచుటకు వక్ఫ్ బిల్లు ద్వారా వక్ఫ్ బోర్డు యందు మెజారిటీ ముస్లిం యేతరులను సభ్యులుగా చేర్చిన ప్రభుత్వం ముస్లిములకు, వక్ఫ్ బోర్డ్ ఆధీనంలోని ఆస్తులకు ఏ విధముగా రక్షణ సమకూర్చుతుందో ముస్లిం సమాజం గుర్తించాలని అన్నారు. వక్ఫ్ పై కేంద్ర ప్రభుత్వం చెప్పేవన్నీ అబద్ధాలనే విషయం స్పష్టంగా అర్థమవుతున్నది చెప్పారు. వక్ఫ్ బోర్డు కమిషనర్ ను తొలగించి ,ఆ స్థానములో కలెక్టర్ ను నియమించడం వెనుక కుట్ర దాగి ఉన్నదని తెలిపినారు. దానము రూపములో ముస్లిములకు వచ్చిన ఆస్తులపై తమ అజమాయిషీ చెలాయించి , ముస్లిములను బానిసలుగా మార్చే ప్రయత్నాని అందరూ అర్థం చేసుకోవాలని కోరినారు. అనేకమంది ముస్లింలు భారతదేశానికి స్వాతంత్రం సమకూర్చడానికి అమరులైనప్పటికీ చరిత్రను వక్రీకరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా తప్పుడు సమాచారాన్ని ముస్లింయేతరుల యందు వ్యాప్తి చేస్తూ సోదరభావాన్ని నాశనం చేసి , ముస్లింలను ఒంటరిగా చేసి ముస్లింలను సంఘవిద్రోహులుగా చిత్రీకరించడం , ముస్లిములు హిందువులకు వ్యతిరేకం అనే భావాన్ని కలిగించి మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రభుత్వం చేయడం చాలా విచారకరమని అన్నారు. ఈలాంటి ప్రజా వ్యతిరేక చట్టాలను రూపొందించి బలవంతంగా వాటిని ముస్లిం సమాజంపై రుద్ది, ముస్లింలకు ఈ చట్టం ప్రయోజన కార్యని చెప్పటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం భారతదేశంలో అన్ని మతాలవారు వారి వారి ధార్మిక కార్యక్రమాలను సాంస్కృతిని ఆచార వ్యవహారాలను స్వయం ప్రతిపత్తితో అమలుపరచుకోవడానికి స్వేచ్ఛ ఉన్నదని దానిని ఎవరు కూడా హరించలేరని ఒకవేళ ఆ ప్రయత్నమే గనుక జరుగుతే న్యాయస్థానాలు ప్రజల పక్షాన నిలబడవలసినటువంటి అవసరం ఉన్నదని వక్తలు అభిప్రాయపడినారు. ఇలాంటి బిల్లులను అమలు చేయడం ద్వారా ముస్లిం సమాజాన్ని తుడిచివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తే, ముస్లింలతో పాటుగా ఎస్సీ, ఎస్టీ బీసీ ఇతర మైనారిటీ ప్రజలందరూ చైతన్యవంతులై రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుంటారని తెలిపినారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ముస్లిం వ్యతిరేక చర్యలను సమర్థవంతంగా తిప్పి కొట్టడానికి నిర్మాణాత్మక, క్రియాత్మక ప్రజా పోరాటాన్ని ముస్లింలు నిర్మించవలసిన అవసరము ఉన్నదని తెలిపారు. ముస్లింలు చేసే ఈ ధర్మ ప్రజా పోరాటానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, వివిధ మైనారిటీ వర్గాలు కూడా తోడుగా వచ్చి ఈ బిల్లు రద్దు అయ్యేంత వరకు అందరూ కలిసి ఒక్కతాటిపై శాంతియుత ప్రజా పోరాటాలను నిర్మించాలని అన్నారు. పౌరుల యొక్క ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు న్యాయస్థానాల ద్వారా తిరిగి వాటిని సాధించుకోవాల్సిన అవసరం ఉన్నది అని అన్నారు. ఈ సందర్భంగా అన్ని ప్రజాసంఘాలు , వివిధ వర్గాలు ముస్లింలకు సంఘీభావాన్ని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో డోలి సత్యనారాయణ తెలంగాణ ఉద్యమ జేఏసీ కన్వీనర్, గుగ్గిళ్ల పీరయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి, దుద్దెల రామ్మూర్తి కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మైస శ్రీనివాసులు టి పి జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్, పిల్లి సుధాకర్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు, హలావత్ లింగన్న సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి, పర్వత కోటేష్ ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ,బొడ్డుపల్లి ఉపేంద్రం మా అసోసియేషన్ అధ్యక్షులు, మందుల రఘు మా ప్రధాన కార్యదర్శి ,షేక్ మహబూబ్ బాషా దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు, నాజర్ దూదేకుల సంఘం బాధ్యులు, ఎం.ఏ.సత్తార్ జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షులు , బాలశెట్టి రమేష్ టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు , గూగులోతు భీమా నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, కామ సంజీవరావు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, మామిండ్ల సత్యనారాయణ న్యాయవాది చెంచు శ్రీశైలం టి పి టి ఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ , మల్లారెడ్డి యుటిఎఫ్ అధ్యక్షులు, పెరుగు కుమార్ సిపిఐ పట్టణ కార్యదర్శి,మహబూబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ అడ్వైజరీ కమిటీ సభ్యులు మహమ్మద్ ఫరీద్, మహమ్మద్ ఖలీల్, సలహాదారులు ముక్తి ఆలంగీర్, కమిటీ సభ్యులు ఎండి జాకీర్ హుస్సేన్, ఆసిఫ్ అలీ, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం విద్యారంగ సమస్యలను

# పరిష్కరించాలి

- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి
- రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర 3

**భూపాలపల్లి/మహాముత్తారం ఏప్రిల్ 13 నవభూమి:** రాష్ట్రంలో వివిధ విభాగాలలో నడుస్తున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆదివారం రోజున డిటిఎఫ్ వార్షిక కౌన్సిల్ సమావేశం జెడ్పిహెచ్ఎస్ భూపాలపల్లిలోని సమావేశ మందిరంలో జిల్లా అధ్యక్షులు పోరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర హాజరయ్యారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.లింగారెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే కంటే ముందు తమ మేనిఫెస్టోలో విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని అనేక వాగ్దానాలు చేశారని కానీ గద్దనెక్కిన తర్వాత ఆ వాగ్దానాలు అమలు చేయడం లేదన్నారు. పిఆర్సీ అమలు ఐదు డిఏలు ఇవ్వకపోవడం సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని చెప్పిన వాగ్దానం మిగిలే ఉందన్నారు. అదేవిధంగా కేజీబీవీ పాఠశాలలో మోడల్ స్కూల్నలో, గురుకుల పాఠశాలల్లో అవుట్సోర్సింగ్ ఉద్యోగులతో నడిపిస్తున్నారని వారికి కూడా వేతనాలు ఇవ్వడంలో అనేక ఇబ్బందులు పెడుతున్నారని చాలా పాఠశాలల్లో బోధన కుంటుపడిందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాలంటే కొఠారి చెప్పినట్టుగా బడ్జెట్లో కనీసం 20 శాతం కేటాయిస్తే పాఠశాలలు బలోపేతం అవుతాయన్నారు. రాష్ట్రంలోని అనేక పాఠశాలల్లో పర్యవేక్షణ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే నింపాలన్నారు. కాబట్టి ప్రభుత్వ విద్యా రంగం బలోపేతం కావాలంటే కామన్ స్కూల్ విధానం ఒకటే మార్గమని ఆ విధానాన్ని అమలు చేసినట్లయితే పై సమస్యలన్నీ లేకుండా పోతాయని పేర్కొన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చాప బాబు దొర మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అనేక పాఠశాలలో సౌకర్యాల కొరతతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మన ఊరు-మనబడి పథకం కింద మంజూరైన పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని వెంటనే వాటి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షుడు జి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు పి.సమ్మయ్య, బి. తిరుపతి రెడ్డి, ఈ.వీరేశం, ఎస్. వీరన్న, బి.ప్రభాకర్ రెడ్డి మరియు అన్ని మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.



## నేడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

### షెడ్యూల్డ్ కు సంక్షేమ జిల్లా అధికారి డాక్టర్,బి.విక్రమ్ కుమార్



**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రిల్13** నేడు డాక్టర్, బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించ ˇనున్నట్లు జిల్లా షెడ్యూల్ కులముల సంక్షేమాధికారి డాక్టర్ బి.విక్రమ్ కుమార్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఉదయం 9గంటలకు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులుఅర్పించడం జరుగుతుందని తెలిపారు. ఈజయంతి వేడుకలకు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మరువదు.. శ్రీపాద నిను

### ఈ ప్రాంత ప్రజా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సదవ



**మహాముత్తారం ఏప్రిల్ 13 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సదవలి ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు 26 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... ఏప్రిల్ 13వ తేదీ 1999 లో జరిగిన సంఘటన ఈ ప్రాంత ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, ఎప్పటికీ మర్చిపోలేమన్నారు. ఒక కుటుంబ సభ్యుని కోల్పోయిన విధంగా గుర్తు చేసుకుంటూ నేటి వరకు మర్చిపోలేదంటే ఇది మాకు ఒక స్ఫూర్తి దయకమైన విషయమన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంథని నియోజకవర్గం లో శ్రీపాద రావు చేసిన సేవలు చిరస్మరణీయమని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్ టి సెల్, మైనార్టీ, మహిళా నాయకులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం

### మంథని నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఇన్చార్జి చిట్యాల శ్రీనివాస్



**మహాముత్తారం ఏప్రిల్ 13 నవభూమి:** రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పర్యటన సందర్భంగా దళిత బంధు లబ్దిదారులను నిన్న తెల్లవారు జామున అక్రమంగా అరెస్టు చేయడాన్ని మంథని నియోజకవర్గ ధర్మ సమాజ్ పార్టీ ఇన్చార్జ్ చిట్యాల శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. కాటారం, మలహర్రావ్, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల మండలాల బాధ్యులని పోలిస్టేషన్లకు తరలించి అరెస్టు చేయడం అప్రజాస్వామ్యం అన్నారు. ప్రభుత్వానికి దళితుల మీద ఏ మాత్రం ప్రేమ ఉన్న మంథని నియోజకవర్గంలో ఉన్న ప్రతి దళితుడికి దళిత బంధు లేదా అంబేద్కర్ అభయ హస్తం పథకం వర్తింపజేయాలన్నారు. లేకుంటే భవిష్యత్తులో ఈ ఉద్యమం మాహెూద్యమంగా మారుతుందని ధర్మసమాజ్ పార్టీ పక్షాన హెచ్చరిస్తున్నామన్నారు.

## దళిత బంధు అడుగుతే..

# అరెస్టులు సమాధానమా

◆ దళిత బంధు సాధన సమితి నాయకులు




**మహాముత్తారం ఏప్రిల్ 13 నవభూమి:** దళిత బంధు సాధన సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వం దళిత బంధు నిధులు విడుదల చేయాలని కాటారం డివిజన్ కేంద్రంలో మహా ధర్నా విజయవంతం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో ఏప్రిల్ 13 శ్రీపాద రావు వర్ధంతి ఉన్నందున మంత్రి శ్రీధర్ బాబు కాటారం వస్తున్నారని తెలిసి దళిత బంద్ సాధన సమితి నాయకులు అడ్డుపడి ఆటంకం కలిగిస్తారని తమను ముందస్తుగా పోలీసులు అర్ధరాత్రి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో భూతం మధు, బొబ్బిలి వెంకటయ్య, పంతకాని లక్ష్మయ్య, జాడి రాజబాబు, పంగ సంపత్, దాసరి జంగు లు ఉన్నారు. వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అన్నారు. గత ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు కేటాయించినటువంటి దళిత బంధు నిధులు విడుదల చేయాలని చేసే శాంతియుత పోరాటన్ని దీన్ని వేరే రకంగా భావించి మమ్ములను అట్టిగా అన్యాయంగా అరెస్టు చేయడం అప్రజాస్వామ్యానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం న్యాయ పోరాటాలకు అడ్డుకట్ట వేస్తే రేపు రానున్న రోజుల్లో దళిత ఉద్యమాలు బలపడి మరింత పోరాటం చేయాల్సి వస్తుందన్నారు. కాబట్టి ప్రభుత్వం మంచి ఆలోచన చేసి దళిత బంధు నిధులు ఇప్పటికైనా విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని మేము కోరుతున్నాం అన్నారు. గత ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగా గ్రామ కార్యదర్శి మొదలుకొని ఎంపీడీవో, ఈడి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కాబట్టి కలెక్టర్ గారి అకౌంట్లో ఫ్రీజిసింగ్ అయిన నిధులని వెంటనే విడుదల చేయాలని మరియు మంథని నియోజకవర్గం ను పైలెట్ ప్రాజెక్టు క్రింద గుర్తించి అంబేడ్కర్ అభయహస్తం పథకంతో ప్రతి దళిత కుటుంబానికి 120000 లక్షల రూపాయలు కేటాయించి ఇవ్వాలన్నారు. దానితో పాటు %దీజ% బంధు, గిరిజన బంధు అమలు చెయ్యాలన్నారు. చేస్తే %దీజ రాజ రా% కృతజ్ఞత సభ పెద్ద మొత్తంలో పెట్టి మిమ్ములను సన్మానించుకుంటామన్నారు. ఇవి అమలు చెయ్యని యెడల రాబోయే రోజుల్లో వివిద నిరసన కార్యక్రమాలు చేపట్టి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామన్నారు. మేధావులు, కవులు, కళాకారులు, కులసంఘాలు, ప్రజాసంఘాలు, విద్యార్థులు అందరూ కలిసి ఇలాంటి అక్రమ అరెస్ట్ లను, దుశ్చర్యాలను ఖండించాలని దళిత బంధు సాధన సమితి నాయకులు కోరారు.

## విద్యార్థుల ప్రవేశాల టార్గెట్‌ను ఉపాధ్యాయులకు విధించడాన్ని

# ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి

◆ ప్రభుత్వం మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

◆ ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రవేశాల టార్గెట్ రద్దు చేయాలి

◆ బలాస్టి రమేష్ ,టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు

◆ విద్యాశాఖకు బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇవ్వాలి





**మహబూబాబాద్ టౌన్ ఏప్రిల్ 13, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) గార్ల మండల శాఖ సబ్ కమిటీ సమావేశం ను మండల అధ్యక్షులు పాపావత్ యాదగిరి నాయక్ అధ్యక్షతన ఆదివారం రోజున స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గార్ల యందు నిర్వహించారు. ఈ సబ్ కమిటీ సమావేశానికి టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బలాస్టి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బలాష్టి రమేష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులకు ప్రవేశాల టార్గెట్ ను విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులు మాత్రమే కృషి చేస్తే సరిపోదని, ప్రభుత్వం కూడా తన వంతు పాత్రను పోషించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని, ప్రతి పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, విద్యాశాఖ కు బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు.ప్రైవేటు పాఠశాలలకు ఇబ్బడి ముబ్బడిగా అనుమతులు ఇచ్చి ప్రోత్సహించకుండా ప్రభుత్వమే తగిన చర్యలను తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాలు పొందాలంటే తెల్ల రేషన్ కార్డును మాత్రమే ప్రతిపాదికగా తీసుకోకుండా, తమ పిల్లలను తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివించాలనే నిబంధనను ప్రభుత్వమే విధించాలన్నారు.కులానికి ఒక గురుకులం ఏర్పాటు చేయకుండా ధనవంతులు, పేద వారు అనే తేడా లేకుండా సామాన్యుల నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు, ప్రజా ప్రతినిధుల పిల్లలు అందరూ ఒకే చోట చదివేల కామన్ స్కూల్ లను ఏర్పాటు చేయాలన్నారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా పాయింట్లు కేటాయించి, సర్వీసు రిజిస్టర్ లో నమోదు చేసి, బదిలీలు, పదోన్నతులలో ఆ పాయింట్లకు ప్రాధాన్యతను ఇవ్వడం వలన అనేక అక్రమాలు జరిగే అవకాశం ఉన్నదన్నారు.విద్యార్థుల ప్రవేశాలను ప్రభుత్వ పాఠశాలల్లో పెంచడం అనేది మంచి కార్యక్రమమే అయినప్పటికీని, దానిని ఉపాధ్యాయులకు టార్గెట్ గా ఇచ్చి, వాటికి పాయింట్లు కేటాయించి, ఆ పాయింట్లను బదిలీలు, పదోన్నతుల సందర్భంగా ప్రాధాన్యత ఇవ్వడం అనేది సహేతుకమైనది కాదన్నారు.మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాపవత్ యాదగిరి నాయక్ ,గుగులోత్ బాలాజీ నాయక్ లు మాట్లాడుతూ, పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని, ఎన్నికల మేనిపెస్టో లో ఇచ్చిన వాగ్దానం ప్రకారం సి. పి. ఎస్ ను వెంటనే రద్దు పరచి పాత పెన్షన్ ను పునరుద్ధరణ చేయాలని, మిగిలి పోయిన 317 జి. ఓ బాధితులను కూడా వారి సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, కాల యాపన చేయకుండా పి. ఆర్. సి – 2023 ను వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో జిల్లా కౌన్సిలర్ కొండా హనుమంతు, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, కార్యదర్శులు సంతు, రామానాదం, ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకట స్వామి,జి. వో ల కమిటీ కన్వీనర్ ప్రవీణ్, అకాడమీక్ కమిటీ కన్వీనర్ సామా, గౌరవ సలహా దారులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, కన్నయ్య, అనిల్, మీడియా ప్రతినిధి వజ్రం నాగేశ్వర్ రావు లు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి

### బీఆర్ఎస్ నేత మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు







**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 13** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గోపేష్ సాహితీ వివాహ మహోత్సవంలో మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు.బానోత్ మహేష్ విజయ దంపతులకు మాజీమంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం:మండల కేంద్రంలోని బొమ్మెర పెద్దతండా (బీ) గ్రామంలో బీఆర్ఎస్ యువజన నాయకులు బానోత్ మహేష్ విజయ వివాహనికి మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు.పూర్ణచందర్ పల్లవి దంపతులకు మాజీమంత్రి ఎర్రబెల్లి ఆశీర్వాదం:పాలకుర్తి మండలం చీమలబాయి తండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్ణచందర్ పల్లవి వివాహంలోమాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆదివారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, మాజీ జడ్పీటీసి పుస్కూరి శ్రీనివాసరావు,మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,వెంకట్ నాయక్, బానోతు మహేందర్ నాయక్,లకావత్ సురేష్ నాయక్, మండల నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మంగపేట,ఏప్రిల్ 13(నవభూమి):**ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 2009-2010 సంవత్సరంలో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. చదివిన బడి, పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో ఈ రోజు వివిధ స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేనక, సురేందర్, రవీందర్, జ్యోతి, శ్రీనివాస్, పుష్ప నీల మరియు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




### ప్రజలకు అవసరమైన అభివృద్ధి,సంక్షేమ

# కార్యక్రమాలు చేపడుతున్నాం

- శ్రీపాద రావు 26 వర్ధంతి సందర్భంగా పేదలకు ఉచిత కంటి పరీక్షలు,ఉచిత అద్దాలు, శస్త్రచికిత్సలు
- కాటారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు
- తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు
- నాలుగు మండలాలకు వైకుంఠ రథాలు,ఫ్రీజర్ బాక్స్ ల బహుకరణ






**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.వివరాల్లోకి వెళితే కాటారం మండల పరిధిలోని ధన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన అదనపు 33/11 కెవి ఉప విద్యుత్ కేంద్రాన్ని ప్రారంభించారు.అనంతరం కాటారం లోని శ్రీపాద రావు 26 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కాటారం గ్రామ పంచాయతి కార్యాలయంలో 50 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతి భవనం ను ప్రారంభోత్సవం చేశారు.కాటారం మండలానికి సంబంధించిన కోటి రూపాయలతో నిర్మించనున్న స్పోర్ట్స్ స్టేడియం కాంప్లెక్స్ నిర్మాణం (వాలీబాల్ కోర్టు, బాస్కెట్ బాల్ కోచ్,బ్యాడ్మింటన్ కోర్టు,ఓపెన్ జిమ్, క్రికెట్ నెట్) శంకుస్థాపన,14 లక్షలతో కాటారంలో చిల్డ్రన్స్ పార్క్,2 కోట్లతో పిడబ్ల్యు రోడ్డు దామరకుంట నుండి మానేరు వరకు బీటీ రోడ్ వరకు,3 కోట్లతో ఒడిపిలవంచ నుండి గూడూరు జెడ్పీ రోడ్డు వరకు బీటీ రోడ్డు,3 కోట్ల,95 లక్షలతో పిడబ్ల్యు రోడ్డు నుండి ధన్వాడ బూడిద పల్లి వరకు బీటీ రోడ్డు, 2 కోట్లతో గుండ్రాతుపల్లి నుండి ఉట్లపల్లి పోచమ్మ దేవాలయం వరకు బీటీ రోడ్డు,కోటి 90 లక్షల రూపాయలతో కాటారం మండలంలోని గ్రామాలలో అంతర్గత సిసి రోడ్డు, సైడ్ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.2005 మహిళా సంఘాలకు 3,12,64,235/- రూపాయల చెక్కును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి పంపిణీ చేశారు. అంతకు ముందు కాటారం,మహాముత్తారం, మలహర్ రావు,మహాదేవపూర్ మండలాలకు వైకుంఠ రథాలను అంబేద్కర్ చౌరస్తాలో మంత్రి ప్రారంభోత్సవం చేసి నాలుగు మండలాలకు అందచేశారు.కోటక్ మహీంద్రా బ్యాంక్ సిఎస్ ఆర్ నిదులు 20 లక్షలతో అందించిన అంబులెన్స్ ను పలిమెల మండలానికి మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేసి అందచేశారు.మాజీ సభాపతి శ్రీపాద రావు వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, అద్దాలు పంపిణీ కార్యక్రమాన్ని బిఎల్ఎం గార్డెన్స్ లో మంత్రి కంటి అద్దాలను పేషెంట్లకుఅందచేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కాటారం, మహాదేవపూర్,మహముత్తారం,మలహర్ రావు, పలిమెల మండలాలకు సంబంధించి 243 మంది లబ్ధిదారులకు కోటి 90 లక్షల విలువ వేసి చెక్కుల ను మంత్రి పంపిణీ చేశారు.ధన్వాడ పాఠశాలలో 100 డేస్క్ బెంచీ లను కాటారం మండలానికి సంబంధించిన 8 పాఠశాలలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన కు ప్రజలు చాలా సార్లు తన దృష్టికి తెచ్చారని అవన్నీ నేడు నెరవేర్చే అవకాశం తనకు వచ్చిందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.పిల్లలను బాగా చదివించాలని ఆ క్రమంలో అన్ని హంగులు కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా 50 వేల నుండి 4 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నామని దరఖాస్తు చేసుకోవాలని పథకం వివరాలను వివరించారు. ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదని, మిగిలిన వాటా బ్యాంకు లేదా లబ్ధిదారులు చెల్లించాలని సూచించారు.పథకాన్ని నిష్పక్షపాతంగా లబ్ధి దారుల ఎంపిక చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు సూచించారు.మీరు మరో 10 మందికి ఉపాధి కల్పించాలని తెలిపారు.మే 15 నుండి 26 వ తేది వరకు జరుగనున్న సరస్వతి పుష్కర పనులను 35 కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు.టెంట్ సిటి ఏర్పాటు ద్వారా భక్తులకు సౌకర్యాలు కల్పన పనులు చేపట్టినట్లు తెలిపారు.తన తండ్రి శ్రీపాదరావు రావు ఆశయ సాధనకు కృషి చేస్తున్నామని ఈ క్రమంలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని













తెలిపారు.ఈ కార్యక్రమాల్లో డిపిఓ నారాయణ రావు,డిఆర్డిఓ నరేష్ పంచాయతీరాజ్ ఈఈ వెంకటేశ్వర్లు,విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, ఎంపీడీవో అడ్డూరి బాబు, తహసిల్దార్ నాగరాజు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు,గ్రామాల ప్రజలు, అధికారులు,నాయకులు,లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

## తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్



**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:**కాటారం మండల కేంద్రంలో ఆదివారం రోజున పత్రికా విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ భారతరత్న,ప్రపంచ జ్ఞాన శిఖరం బాబాసాహెబ్ అంబేద్కర్ మరణం తర్వాత ఆయన భావజాలాన్ని భూమిలో పాతి పెట్టారన్నారు.పాతి పెట్టి చాలా సంతోషించారు.కానీ వాళ్ళకు తెల్వదు ఆయన పాతిపెట్టిన మొలకెత్తి మహావృక్షం అయిన ప్రపంచ దేశాలు ఆయనను కీర్తిస్తాయని అస్సలు ఊహించలేదు.ఆయనను ప్రపంచ దేశాలు కీర్తి స్తాయనడానికి ఒకే ఒక్క ఉదాహరణ ఆయన పుట్టిన రోజును (ఏప్రిల్ 14 ను) ఐక్య రాజ్య సమితి పుట్టిన రోజుగా డిక్లేర్ చేసింది.డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి రక్తాన్ని అక్షరాలుగా మార్చి బ్రాహ్మణ దోపిడీ తత్త్వశాస్త్రానికి విరుగుడు గా పీడిత వర్గ విముక్తి శాస్త్రాన్ని మీకందించారు. భారత రాజ్యాంగ నిర్మాత,ఆర్థిక శాస్త్రవేత్త, సంఘసంస్కర్త, భారతదేశ రాజ్యాంగ పితామహుడు గా ప్రసిద్ధిగాంచిన భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను ఏప్రిల్ 14 సోమవారం నాడు భూపాలపల్లిలో బాతాల రాజన్న భవన్ లో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించు కొని,ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించాలని పీక కిరణ్ కోరారు.

# నియోజకవర్గ పలు అభివృద్ధి పనులకై సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే

## పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి



**పాలకుర్తి నవభూమి ఏప్రిల్ 13** హైదరాబాద్: హైదరాబాద్ లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని,పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి పలు నియోజకవర్గ అభివృద్ధి పనులకై ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, మాజీ జెడ్పి చైర్ పర్సన్ ధన్వంతి,లక్ష్మీ నారాయణ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మాజీ ఎంపీటీసీ తోట జనార్ధన్

**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** కాటారం గ్రామ పంచాయతీ ఇప్పల గూడెం దొంగిరివాడ లో కొద్ది రోజులుగా తీవ్ర నీటి కొరతతో బాధపడుతూ, విషయం కాటారం మాజీ ఎంపీటీసీ తోట జనార్దన్ కు విన్నవించుకున్నారు.వెంటనే స్పందించిన తోట జనార్దన్ దొంగిరి వాడను సందర్శించి తక్షణమే కొత్త బోర్ మోటర్ ఫిట్టింగ్ చేయించాడు.కొత్త బోరు మోటారు ఇప్పంచిన తోట జనార్దన్ కు దొంగిరి వాడ లోని ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దొంగిరీ వాడ లోని ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేడు దళితుల ఆరాధ్య దైవం

# డా బిఆర్ అంబేడ్కర్ జయంతి



**భూపాలపల్లి/మహాముత్తారం ఏప్రిల్13 నవభూమి:** భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా" బి.ఆర్ అంబేద్కర్ ఏప్రిల్ 14వ తేదీన జన్మించాడు. ఆయన పేరు వింటే పేదలకు గుండె ధైర్యం, ఆయన మాటలు వింటే కొండంత అండ. అణగారిన వర్గాల కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నత వ్యక్తి. అంబేద్కర్ జన్మించిన సమయంలో అంటరానితనం అస్పృశ్యత పాటిస్తున్న రోజులవి. భారతదేశంలో సాంఘిక, ఆర్థిక, సామాజిక,మత పరిస్థితులు గందరగోళంగా ఉన్నాయి. దేశంలో మహానుభావులంతా ఒకవైపు స్వాతంత్ర ఉద్యమం కోసం పోరాటం చేస్తే మరోవైపు డా" అంబేద్కర్ మాత్రం మొదట తన కులానికే స్వాతంత్రం లేదని అణగారిన వర్గాల కోసం పోరాటం చేశాడు. ఎట్టకేలకు దేశానికి స్వాతంత్రం వచ్చింది. కానీ కుల,మత పరిస్థితులు మారలేదు. దేశంలో ఇంకా అక్కడక్కడ కుల,మత వివాదాలు, ఉన్మాదా కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగం భారత రాజ్యాంగం. దేశంలోని ప్రజలంతా కుల,మత, ప్రాంతం, పార్టీలకు అతీతంగా సోదర భావంతో, స్వేచ్ఛగా, సమానత్వంతో జీవించాలని చట్టాలు బోధిస్తున్నాయి. కానీ ఆ చట్టాలు కాగితాలకే పరిమితం అయ్యాయి కానీ అమలు కావడం లేదు. అగ్రకులాల అహంకారం ఇంకా పోలేదు. అది చాప కింద నీరుల ఇంకా ఉంది. బాల్యంలో అంబేద్కర్ జీవించిన జీవన పరిస్థితులు చేదుగా ఉన్నప్పటికీ అవన్నీటిని ఎదుర్కొని ఉన్నత చదువులు చదివి భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసిన మహానుభావుడు. జీవితంలో సమస్యలు వస్తాయని ప్రతి సమస్యకు పరిష్కారం ఉంటుందని దానినే పట్టుకొని వేలాడకుంటా ముందుకు సాగాలన్నాడు. బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదంతో దేశంలో ఉన్న ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలను ఏకతాటిపై తీసుకొచ్చి ఉద్యమం చేసి అంటరానితనాన్ని రూపుమాపాడు. దేశంలో ప్రజలందరికీ స్వేచ్ఛ,సమానత్వం, జీవించే హక్కులను కల్పించిన భారతరత్న అంబేద్కర్. నేటి సమాజంలో యువతీ, యువకులందరికీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ఆదర్శం. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన సిద్ధాంతాలను పాటిస్తూ ఆయన ఆశయాలను కొనసాగించాలి.

# కేసీఆర్‌ను విమర్శించే స్థాయానీది

**హనుమకొండ, నవభూమి :** 'కేసీఆర్‌ను విమర్శించే స్థాయా నీది? అడ్డిమార్ గుడ్డి దెబ్బల ఎమ్మెల్యేగా గెలిచినవ్. నువ్వు కేసీఆర్ కాలిగోటికి కూడా సరిపోవు. గింత ఉన్నోనివి.. స్థాయి మరి చి మాట్లాడుతున్నవ్.. పెద్దోళ్లను తిడితే పెద్దోడివైపోతామనుకుంటున్నవ్.. అలాంటి నాయకుల్లో నువ్వు ఫస్ట్ ఉంట వ్' అంటూ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ మండిపడ్డారు.శనివారం సాయంత్రం హనుమకొండ బాలసముద్రంలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తాటికొండ రాజయ్య, నన్నపునేని నరేందర్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. 'అరవై ఏం డ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్.. సూర్యుడిలాంటి ఆయనపై విమర్శలు చేయ డం అంటే సూర్యుడి మీద ఉమ్మి వేసినట్టేనన్నారు.కేసీఆర్, రజతోత్సవ సభ, పర్మిషన్లపై మాట్లాడే స్థాయా నీది? అని ప్రశ్నించారు. అన్ని అనుమతులతోనే వరంగల్ జిల్లాలో ఇప్పటికే ప్రపంచం, జాతీయ స్థాయి నాయకులు అబ్బురపడేలా సభలు నిర్వహించామన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిపిన నాయకుడు అన్నారు. గాంధేయ మార్గంలో తెలంగాణను సాధించి అంబేద్కర్, ఫూలే ఆలోచనల మేరకు అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు.తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కేటీఆర్ ఐటీకి అంబాసిడర్‌గా నిలిచారని, ఇంకోసారి వారిని విమర్శిస్తే ఊరుకోమని హెచ్చరించారు. ఇంకా ఎక్కువ మాట్లాడితే నీ బాగోతాలు బయటపెడతామన్నారు. కేసీఆర్ 25 ఏండ్ల క్రితం ఉద్యమం మొదలు పెట్టినప్పుడు నువ్వు ఎకడున్నావని ప్రశ్నించారు. బతుకుదెరువు కోసం వచ్చి ఎన్ని బాగోతాలు ఆడావో తమకు తెలుసన్నారు. నీ పదవీ కాలం ఇప్పటికే ఏడాదిన్నర గడిచిపోయిందని, మరో రెండు, మూడేండ్లలో మొత్తం అయిపోతుందని ఎద్దేవా చేశారు. మా సభల జోలికి వస్తే ఉరుకునేది లేదని వినయ్ భాస్కర్ హెచ్చరించారు. సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నయీముద్దీన్, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.బాలకాలిలో కడియం ఎమ్మెల్యే కడియం శ్రీహరి బాలకాలిలో పడ్డాడు. 15 రోజుల నుం చి సోయి తప్పి మాట్లాడుతున్నాడు. దేవునూరు భూములను కబ్జా చేస్తున్నప్పటికీ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ ఏమీ మాట్లాడకుండా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంది. అంటే కడియం శ్రీహరి, మంత్రి సురేఖ కుమ్మక్కయ్యారనిపిస్తున్నది. ప్రజలను పట్టించుకోవడం లేదు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ప్రెస్‌మీట్‌లో కేటీఆర్‌పై మాట్లాడుతూ అతి చిన్న వయస్సులో కేటీఆర్ పెద్ద అబద్ధాలు అడుతున్నాడని అన్నాడు. మరి నువ్వు చిన్నగా ఉండి కేటీఆర్‌పై మాట్లాడుతున్నావు. నీ స్థాయికి మించి మాట్లాడుతున్నావు. ఇదే రకంగా మాట్లాడితే అతని మీద మా కార్యాచరణ ప్రకటించి బుద్ధి చెబుతాం. కడియం శ్రీహరికి నీతి నిజాయితీ ఉంటే సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వకముందే రాజీనామా చేయాలి.నన్నపునేని నరేందర్, మాజీ ఎమ్మెల్యే కడియంకు రాజకీయ పునర్జన్మనిచ్చింది కేసీఆర్ చచ్చిన పాములాగా ఉన్న కడియం శ్రీహరికి ఊపిరినిచ్చి రాజకీయ పునర్జన్మనిచ్చింది కేసీఆర్. స్టేషన్‌ఘన్‌పూర్ పేరు చెప్పి 30 ఏళ్ల నుంచి రాజకీయ పబ్బం గడుపుతున్న శ్రీహరి గులాబీ కండువా, పల్లా రాజేశ్వర్‌రెడ్డి దయ, కార్యకర్తల కృషితో గెలిచినవ్. పల్లా రాజేశ్వర్‌రెడ్డి భిక్షతో డిప్యూటీ సీఎం అయినవ్. కేసీఆర్‌ను బ్లాక్‌మెయిల్ చేసి పార్టీ ఫండ్ తీసుకొని రూ. 100 కోట్లకు అమ్ముడు పోయినవ్. దేవునూరు గుట్టలను చెరబడుతున్నావు. బినామి పేర్లతో భూములు కొన్నావు. ఫిరాయింపుల చట్టంపై అవగాహన లేని వ్యక్తి కడియం. స్టేషన్‌ఘన్‌పుర్ నియోజక వర్గానికి, దేవాదులకు నువ్వు చేసిందేమీలేదు.తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే సభకు 'త్రిచక్ర' విరాళం రూ. 1,00,116 బీఆర్ఎస్ సభకు హనుమకొండలోని త్రిచక్ర పొదుపు సంఘం రూ. 1,00,116 విరాళం ప్రకటించింది. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌కు చెక్కును అందజేశారు. 27న సభకు 800 ఆటోలతో స్వచ్ఛందంగా రావడంతో పాటు ప్రజలను తరలిస్తామని సంఘం అధ్యక్షుడు ఇసంపల్లి సంజీవ తెలిపా రు. ఆటో కార్మికులకు కేసీఆర్ అండగా నిలిచారని, రోడ్‌ట్యాక్స్ మాఫీ చేశారన్నారు. హనుమకొండ జిల్లాలో ఆటో కార్మికులకు బీమా సౌక ర్యం కల్పించిన ఘనత దాస్యంకే దకుతుందన్నారు. త్రిచక్ర సంఘానికి సైతం వినయ్‌భాసర్ రూ.30 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు మంద శ్రీధర్‌రెడ్డి, చీకటి కుమార్, మడికొండ బాబు, కలకోట్ల జయరాం, స్వామి, సంజీవ, బాబు, వెంకటేశ్వర్లు, రమేశ్ పాల్గొన్నారు.



# కోటి రూపాయల వ్యయంతో అదనపు ట్రాన్స్ ఫార్మర్ ప్రారంభం





**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ సబ్ స్టేషన్ లో కోటి రూపాయల వ్యయం తో నూతన అదనపు ట్రాన్స్ ఫార్మర్ ను ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు.వేసవి కాలం దృష్ట్యా పెరుగుతున్న లోడును దృష్టిలో ఉంచుకుని అదనపు 5 ఏంవిఏ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లి డీఈఈ పాపిరెడ్డి,ప్రొటెక్షన్ ఏడీఈ ప్రశాంత్,కాటారం ఏడీఈ నాగరాజు,కాటారం ఏఈ ఉపేందర్,విద్యుత్ సిబ్బంది,విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు అడుగు జాడలోనే అభివృద్ధి కృషి

## 26 వ వర్ధంతి సందర్భంగా శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:**మంథని నియోజకవర్గంలో తండ్రి శ్రీపాద రావు ఆశయాల సిద్ధించేందుకు అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన అడుగు జాడల్లోనే ముందుకు వెళుతున్నట్లు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు శ్రీపాద రావు అమర్ హై అంటూ గొంతు ఎత్తి నినదిస్తుండగా కీర్తిశేషులు మాజీ స్పీకర్ శ్రీపాద రావు 26 వ వర్ధంతి సందర్భంగా ఆదివారం కాటారం మండల కేంద్రంలో శ్రీపాద రావు విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉమ్మడి కరీంనగర్ మాజీ డిసిసి అధ్యక్షులు ఖడ్గం మృత్యుంజయం శ్రీపాదరావు విగ్రహానికి పూలమాలలు వేశారు.జిల్లా,మండల కాంగ్రెస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు శ్రీపాద రావుకు నివాళులు అర్పించారు.



# జిల్లాలోని పలు మండల గ్రామాల్లో పుట్ట గొడుగుల్లా బెల్ట్ షాపులు

**జనగామ నవభూమి ప్రతినిధి ఏప్రియ 13** జిల్లాలోని పలు మండల కేంద్రాలతో పాటు గ్రామ గ్రామాన ఎక్కడ చూసిన అడుగేసి అడుగు తీస్తే పుట్ట గొడుగుల్లాగా బెల్ట్ షాపులు.వెలుగుతున్నాయి.వీటినీ లేకుండా చేస్తామన్న ప్రభుత్వ చర్యలు కనుమరుగై పోతున్నాయని ప్రజలు ప్రశ్నిస్తూన్నారు? అప్పుడు తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కూడా గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు వెలిసి పేద కుటుంబాలకు చెందిన వారిని మద్యం బాబులను బానిసలుగా చేస్తూ ఆర్థికంగా అప్పుల పలు చేసింది.ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు గ్రామ గ్రామాన బెల్ట్ షాపులు లేకుండా చేసి పేద కుటుంబాలను మద్యం బాబులను కాకుండా చేస్తామని చెప్పి అధికారంలోకి ప్రభుత్వం16నెలలు కావాస్తున్న కూడా ఇప్పటివరకు బెల్ట్ షాపులపై అధికారుల చర్యలు ఎక్కడ పోయినాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అధికారులు కాసులకు కక్కుర్తి పడుతూ అమ్ముడు పోతున్నారని విమర్శిస్తున్నారు. మండల కేంద్రాల్లో ప్రభుత్వం మద్యం షాపులకు టెండర్లు పిలిచి కోట్లాది రూపాయలను దండుకున్నారు.అధి సరిపోదని అనుకుంటూ దూర ప్రాంతాల్లో ఉన్న గ్రామ గ్రామాన బెల్ట్ షాపులను అధికారుల కను సన్నలతో అడిగేసి అడుగు తీస్తే బెల్ట్ షాపులే వెలుస్తున్నాయి.వీటిపై అధికార్ల చేయలేవని అంటున్నారు.మాముళ్లకు అమ్ముడు పోయినా అధికారులతోనే గ్రామ గ్రామాన ఎక్కడ చూసినా బెల్ట్ షాపులే వెలిసి దర్శనమిస్తున్నాయి. పుట్ట గొడుగుల్లాగా రోజు రోజున పుట్టుకొస్తున్నాయి.ప్రతిరోజూన కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించు కోవడానికి అనేక కష్ట నష్టాలతో అనేక ఇబ్బ%శీ%దులు పడుతున్నారు.ఆక్రమంలో గ్రామ గ్రామాన ఎదురు పడుతున్న బెల్ట్ షాపులోని మద్యానికి మందు బాబులు బానిసలవుతున్నారు.దీంతో మద్యం బాబులు అప్పులపాలై కుటుంబాలను పోసించుకునే పరిస్థితి.లేకుండా పోతున్నది.ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకొని పేద కుటుంబాలకు చెందిన వారిని మద్యం షాపులకు బానిసలు కాకుండా రక్షించి ఆదుకోగలరని ప్రజలు కోరుతున్నారు. బెల్ట్ షాపులను కాసులకు కక్కుర్తి పడుతూ బెల్ట్ షాపులను మంజూరు చేస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకో గలరని ప్రజలు కోరుతున్నారు.జిల్లాలోని పలు మండల కేంద్రాలతో పాటు పలు దూర ప్రాంతాల్లోని గ్రామ గ్రామాన కూల్ డ్రింక్స్,కిరణం, పాన్ షాప్స్,హెూటల్స్ లల్లో విచ్చల విడిగా, పుట్ట గొడుగుల్లాగా బెల్ట్ షాపులు వెలుస్తున్నాయి.వీటిపై అధికారులు దాడులు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

## రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం కొత్తపల్లి తండా గ్రామ నివాసి అయిన శ్రీమతి వాంకుడోతు సమ్మక్క ఇంట్లో ఆదివారం రోజున ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సన్న బియ్యంతో చేసిన వంట తో బోజనం చేశారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రేషన్ కార్డులు ఉన్న నిరుపేదల కుటుంబాలు సన్నబియ్యం ఆహారాన్ని భుజించాలనే సంకల్పంతో ఉగాది పండుగ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి సన్నబియ్యం పంపిణి ని ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి వాంకుడోతు సమ్మక్క కుటుంబ సభ్యులతో ముఖాముఖీ మాట్లాడారు. సన్నబియ్యం ఎలా ఉన్నాయి,దొడ్డు బియ్యానికి సన్న బియ్యానికి తేడా ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు.పేదలు కడుపునిండా సన్న బియ్యంతో భోజనం చేయాలని అందుకు సన్న రకం ధాన్యం అవసరమని భావించిన ప్రభుత్వం సన్న రకం ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్ కు 500/- రూపాయల బోనస్ చెల్లించినట్లు తెలిపారు.సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,మండల ప్రత్యేక అధికారి,డిఆర్డీఓ నరేష్, తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు,ఎంపివో వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# రాం నారాయణ గౌడ్‌ను పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాం నారాయణ గౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడు తుండగా కాటారం లోని వారి కూతురు ఇంటి వద్దకు మంత్రి శ్రీధర్ బాబు వెళ్లి రాం నారాయణ గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,ధైర్యం చెప్పాడు.ఈ కార్యక్రమంలో మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన,నాణ్యమైన విద్యా బోధనకు కృషి

## రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**కాటారం,ఏప్రిల్ 13 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం దన్వాడ లో ఆదివారం రోజున 325 డ్యూయల్ డెస్క్ బెంజీలు పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 325 డ్యూయల్ డెస్క్ లను 5 గ్రామంలోని పాఠశాలలకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులై ఉపాధ్యాయులు ఉన్నారని,తల్లిదండ్రులు తప్పని సరి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు.ఈ సంవత్సరం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల నమోదును బట్టి ఆయా పాఠశాలలను వసతి గృహాలు గా మార్చుటకు చర్యలు తీసు కుంటామని అన్నారు.విద్యార్థులు నమోదు మంచి గా ఉన్న పాఠశాలల విద్యార్థులను ఇతర రాష్ట్రాల కు స్టడీ టూర్ కు పంప నున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి డిఆర్డీఓ నరేష్,డీఈఓ రాజేందర్,జిల్లా కలెక్టర్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



